**జూబ్లీహిల్స్ సీఐకీ సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట..**

ఢిల్లీ, సెప్టెంబర్ 22: మహిళపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సస్పెన్షన్ వేటు పడిన జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు శ్రీనివాసు రెడ్డిని అరెస్టు చేయవద్దని లేదా అతడిపై ఎలాంట బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.మంగళవారం ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది.

RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

**హైదరాబాద్ పాలనలో బిగ్ చేంజ్.. క్యూర్ బిల్లుకు గవర్నర్ ఆమోదం**

**హైదరాబాద్,సెప్టెంబర్,22:** తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో సమర్ధవంతమైన పాలన, డిజిటల్ ఆధారిత వ్యవస్థగా తీర్చిదిద్దడం దిశగా కీలక అడుగు పడింది. క్యూర్ బిల్లుకు తెలంగాణ గవర్నర్ ఆమోదం తెలిపారు. అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లుపై గవ ర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీంతో జీహెచ్ఎంసీ–1955 స్థానంలో క్యూర్ –2026 చట్టం అమల్లోకి రానుంది. ఒకే నగరం.. ఒకే పరిపాలన ఒకే చట్టం లక్ష్యంతో జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీల పరిధిలో వర్తించేలా ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చింది.

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక :303 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ గురువారం 24-9-2026 పేజీలు :4 వెల : 1-00

### కరెంట్ కోతలపై కేటీఆర్ ఫైర్..

## ‘ఇది ఎల్ నినో కాదు.. ఎల్ కాంగ్రెస్’.!

**హైదరాబాద్,సెప్టెంబర్,23:**తెలంగాణలో విద్యుత్ సరఫరా, విద్యుత్ ఉత్పత్తిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణకు కరెంట్ విలాసం కాదని, జీవనరేఖ అని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపై తమ పార్టీ తరఫున వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు ఆరు బృందాలను పవర్ ప్లాంట్లు, సింగరేణి ప్రాంతాలకు పంపుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనే విద్యుత్ అంశం కీలకంగా ఉందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ విద్యుత్ రంగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ల సంఖ్యను పెంచడంతో పాటు విద్యుత్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టారని, తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కేటీఆర్ ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో ఆరు గంటలకు మించి కరెంట్ రావడం లేదని, విద్యుత్ సమస్యలపై మండలాల్లో ధర్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలకు వాతావరణ పరిస్థితులను కారణంగా చూపడాన్ని కేటీఆర్ విమర్శించారు. ఇది ‘ఎల్ నినో’ ప్రభావం కాదని.. ‘ఎల్ కాంగ్రెస్’ ప్రభావమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. విద్యుత్ సరఫరా, ఉత్పత్తిపై బీఆర్ఎస్



నేతలు గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఇటీవల హరీశ్ రావు కూడా పలు విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గ స్థాయిలో జరగడం, బొగ్గు లభ్యతపై ప్రశ్నలు లేవనెత్తారు. సింగరేణిలో బొగ్గు కొరత, నాణ్యతపై కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. నాలుగు నెలల క్రితమే తమ పార్టీ నేతలు సింగరేణిలో బొగ్గు కొరత, అక్రమాలపై ఆరోపణలు చేశారని చెప్పారు. బొగ్గు అందుబాటులో ఉంటే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఎందుకు తగ్గుతోందని ప్రశ్నించారు.

### పాలమూరుకు ఉపశమనం..

## నీటి విడుదలకు కర్ణాటక గ్రీన్ సిగ్నల్..

**హైదరాబాద్,సెప్టెంబర్,23:**తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక సర్కార్ అంగీకారం తెలిపింది. అల్మట్టి నుంచి మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బృందం.. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘరెడ్డి ఉన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని ఇప్పటికే మంత్రులు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడి, పంటల ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను డీకే శివకుమార్‌కు మంత్రులు వివరించారు. మానవతా దృక్పథంతో పాలమూరు ప్రజలకు సాగు, తాగునీటిని విడుదల చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు కోరారు. మంత్రుల విజ్ఞప్తికి కర్ణాటక సీఎం అంగీకరించారు. నీటి విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ రాష్ట్ర అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.కాగా, సీఎం రేవంత్‌రెడ్డి నిన్న తనకు ఫోన్ చేశారని తెలంగాణ ప్రజాప్రతినిధులకు



డీకే శివకుమార్ వెల్లడించారు. తాను అసెంబ్లీలో ఉండటంతో రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడలేకపోయానని డీకే వివరించారు. తిరిగి కాల్ చేసి చాలాసేపు మాట్లాడుకున్నామని చెప్పుకొచ్చారు. రెండు రాష్ట్రాలు సమన్వయంతో పనిచేస్తే రైతుల అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు వెళ్లవచ్చని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా తెలంగాణకు నీటిని విడుదల చేస్తామని కర్ణాటక ఇరిగేషన్ అధికారులు చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు.

### అమెరికా వెళ్లనున్న ప్రధాని మోదీ..

## డిసెంబర్‌లో జీ20 సదస్సుకు హాజరు


**న్యూఢిల్లీ,సెప్టెంబర్,23:**ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో అమెరికా వెళ్లబోతున్నారు. డిసెంబర్‌లో జరిగే జీ20 సదస్సులో పాల్గొనేందుకు మోదీ అమెరికాలో పర్యటిస్తారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. డిసెంబర్ 14, 15 తేదీల్లో అమెరికా, ఫ్లోరిడాలోని ట్రంప్ నేషనల్ డోరల్ మియామి రిసార్ట్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు జీ20 దేశాల అధినేతలు హాజరవుతారు. మోదీ అమెరికా పర్యటన దాదాపు ఖరారైనప్పటికీ.. ప్రభుత్వం అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. మోదీ ఈ సదస్సుకు హాజరైతే అక్కడ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధానంగా వ్యాపారం, వాణిజ్యం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇటీవల ఇండియాపై అమెరికా విధిస్తున్న సుంకాలపై చర్చలు జరుగుతాయి. రష్యా, ఇరాన్ నుంచి చమురు కొంటున్నందున ఇండియాపై అమెరికా భారీ సుంకాలు విధిస్తోంది. భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 100 శాతం పన్నులు విధించాలని ట్రంప్ నిర్ణయించారు. తమ దేశంలో జరగబోయే జీ20 సదస్సులో ట్రంప్ కలవాలని అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తోంది మోదీ కోసమే అని ఇండియాలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. మోదీ, ట్రంప్ గత జూన్‌లో ఫ్రాన్స్‌లోని ఎవియన్‌లో జరిగిన జీ7




సదస్సులో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ట్రేడ్, రక్షణ, ఎనర్జీ, టెక్నాలజీ వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. జీ20 సదస్సుతోపాటు క్వాడ్ సదస్సు కూడా డిసెంబర్‌లోనే జరిగే అవకాశం ఉంది. ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా వంటి దేశాలు క్వాడ్ సభ్యదేశాలుగా ఉన్నాయి. మోదీ అమెరికా పర్యటన తర్వాత పక్కనే ఉన్న కెనడాలో కూడా పర్యటించే అవకాశం ఉంది. ఈ పర్యటన ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

## భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్.. ఊడిపడిన ప్లాస్టరింగ్

**- హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా చార్మినార్‌కు స్వల్ప నష్టం- లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడిపడిన వైనం-మరమ్మతుల కోసం ఇప్పటికే టెండర్ ప్రక్రియలో ఉందని ఏఎస్ఐ వెల్లడి-శనివారం వరకు భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన అధికారులు**



**హైదరాబాద్,సెప్టెంబర్,23:**భాగ్యనగరంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో చారిత్రక కట్టడం చార్మినార్ స్వల్పంగా దెబ్బతింది. మంగళవారం రాత్రి పాతబస్తీలో సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వానకు లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న చార్మినార్ భద్రతా సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, కిందపడిన ప్లాస్టరింగ్ శకలాలను తొలగించారు. మంగళవారం సాయంత్రం నగరంలో 37.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ వర్షం కారణంగానే మినార్ ప్లాస్టరింగ్ ఊడిపడి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు స్పందించారు. ఎడమవైపు మినార్ కింద ఉన్న గోడ వెలుపలి భాగం కొంత బలహీనపడటంతో భారీ వర్షానికి ప్లాస్టరింగ్ రాలిపోయిందని వారు తెలిపారు. దెబ్బతిన్న భాగానికి మరమ్మతులు నిర్వహించేందుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో అత్యధికంగా సంగారెడ్డిలో 82.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు, ఈ నెల 26వ తేదీ శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చార్మినార్‌తో పాటు ఇతర చారిత్రక కట్టడాల వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులు నిర్ణయించారు.

## జమ్ముకశ్మీర్‌లో అదృశ్యమైన బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు.. ఢిల్లీలో ఆచూకీ లభ్యం

శ్రీనగర్: ఒక బీజేపీ ఎమ్మెల్యే కుమారుడైన బాలుడు జమ్ముకశ్మీర్‌లో అదృశ్యమయ్యాడు. దీంతో ఆ ఎమ్మెల్యే కుటుంబం ఆందోళన చెందింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించగా ఆ బాలుడి ఆచూకీ ఢిల్లీలో లభించింది ) జమ్ము బీజేపీ ఎమ్మెల్యే విజయ్ శర్మ కుమారుడైన ఆదిత్య, హిరానగర్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. మంగళవారం బ్యాడ్మింటన్ ఆడేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆ బాలుడు తిరిగి రాలేదు. కిడ్నాప్ అయ్యాడని ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యే కుమారుడి మిస్సింగ్‌పై పోలీసులు సీరియస్‌గా స్పందించారు. ఆదిత్య కోసం అన్ని ప్రాంతాల్లో వెతికారు. హిరానగర్ నుంచి కతువా, జమ్మూ వరకు అన్ని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఆ బాలుడు కతువా బస్ స్టాండ్‌లో బస్సు ఎక్కుతూ చివరిసారి కనిపించాడు. మరోవైపు ఆ బస్సు తిరిగి కతువా చేరుకున్న తర్వాత డ్రైవర్, కండక్టర్‌ను పోలీసులు ప్రశ్నించారు. బాలుడు ఆదిత్య ఢిల్లీలోని తన సోదరి ఇంటికి క్షేమంగా చేరుకున్నట్లు తెలుసుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే విజయ్ శర్మకు పోలీసులు ఈ సమాచారం అందివ్వడంతో ఆ కుటుంబం



ఊరట చెందింది. ఢిల్లీలోని తన కుమార్తెతో మాట్లాడిన ఆ ఎమ్మెల్యే ఈ సమాచారాన్ని నిర్ధారణ చేసుకున్నారు. తన కుమారుడిని కలిసేందుకు బుధవారం ఆయన ఢిల్లీ బయలుదేరారు. అయితే ఇంట్లో తనకు అసౌకర్యంగా అనిపించడంతో ఆ బాలుడు తన సోదరి వద్ద ఉండేందుకు ఢిల్లీ వెళ్లినట్లు తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు. అతడ్ని ఎవరూ కిడ్నాప్ చేయలేదని వెల్లడించారు. బాలుడి అదృశ్యంపై ఫిర్యాదు అందుకున్న కొన్ని గంటల్లోనే అతడి ఆచూకీని గుర్తించినట్లు వివరించారు.

### రాయలసీమకు లక్ష కోట్ల వరం..

## అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

**లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ఆరు జిల్లాల్లో ప్రాజెక్టు అమలు**

**నిర్మలా సీతారామన్‌తో కలిసి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

**అమరావతి,సెప్టెంబర్,23:**దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న రాయలసీమ రూపురేఖలను మార్చే బృహత్తర ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది. అక్టోబర్ 2వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం ద్వారా సీమ రైతాంగ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ ‘పూర్వోదయ’ పథకం కింద ఈ రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు అందనుండగా, మరో రూ.60 వేల కోట్లను ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించనున్నారు. రాయలసీమలోని



నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు.

## ‘అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు’



, హైదరాబాద్: అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రెడ్ అలర్ట్ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రెడ్ అలర్ట్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని.. వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాలపై నిఘా పెంచాలని పొంగులేటి పేర్కొన్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. జిల్లాల్లో 24 గంటలూ అందుబాటులో కంట్రోల్ రూమ్‌లు ఉండాలి. ప్రజలకు తక్షణ సహాయం అందించేలా టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలి. అత్యవసర ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని కలెక్టర్లను పొంగులేటి ఆదేశించారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు.

## బ్లాస్టింగ్ రాళ్లు మీద పడి కార్మికుడు మృతి


మక్తల్ : బ్లాస్టింగ్ చేసిన రాళ్లు మీద పడి బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్తల్––నారాయణపేట––కొడంగల్ కాట్రపల్లి పంప్‌హౌస్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగినట్లు తెలుస్తోంది. స్థానికంగా అందిన సమాచారం ప్రకారం.. కాట్రపల్లి పంప్‌హౌస్ వద్ద కొంతమంది కార్మికులు రోజువారీ పనుల్లో భాగంగా బ్లాస్టింగ్ చేసిన రాళ్ల కుప్ప వద్ద పనిచేస్తుండగా అకస్మాత్తుగా రాళ్లు మీద పడినట్లు తోటి కార్మికులు చెబుతున్నారు. ఈ ఘటనలో బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు పేర్కొంటున్నారు. అయితే ఘటనపై ప్రాజెక్టు వద్ద పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ నుంచి అధికారికంగా ఎలాంటి ధ్రువీకరణ రాలేదు. ఘటన జరిగిన వెంటనే విషయం బయటకు రాకుండా గోప్యంగా ఉంచినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. మృతదేహాన్ని ఎక్కడికి తరలించారనే విషయంపై కూడా స్పష్టత లేదని సమాచారం. తెల్లవారుజామున చీకట్లో ఘటన జరగడంతో మృతి చెందిన కార్మికుడి వివరాలు, మృతదేహం ప్రస్తుతం ఎక్కడ ఉందనే విషయాలు తెలియరాలేదు. తోటి కార్మికుల మధ్య ఈ ఘటనపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ విషయంపై మక్తల్ పోలీసులను సంప్రదించగా.. తమకు ఘటనపై సమాచారం లేదని ఎస్ఐ రాజు తెలిపారు.

# సంపాదకీయం

## పదేళ్లలో 61 యుద్ధాలు... ముగింపు ఎప్పుడు


భారత ప్రధాని నరేంద్రమోదీ నాలుగేళ్ల క్రితం రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఒక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులతో మాట్లాడి ఇది యుద్ధాల యుగం కాదని తెలిపారు. మోదీ ఈ మాట అన్నప్పటికీ ఆయన అంచనా తప్పింది. 2016 నుంచి 2026 మార్చి వరకు చూసినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా అనేక యుద్ధాలు జరిగాయి. అంతర్జాతీయంగా యుద్ధాలను అధ్యయనం చేసే సంస్థ 78 దేశాలు పదేళ్లలో యుద్ధాలు చేశాయి. ఈ 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయి. ఇందులో ప్రభుత్వాలు ఉన్నాయి. ఉగ్రవాద సంస్థలు ఉన్నాయి. స్వతంత్రం కోసం పోరాడే సంస్థల ఉన్నాయి. 2016?2026లో 61 యుద్ధాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వాలు, ఉగ్రవాద గుండాలు, విముక్తి సంస్థలు పాల్గొన్నాయి. యూరప్‌లో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం మ్యాపులు మార్చింది. యూరప్‌లో ఉద్రిక్తత కొనసాగుతోంది. మాజీ రష్యా ప్రాంతం అజర్‌బైజాన్, ఉక్రెయిన్‌లో, గల్ఫ్‌లో 1948 నుంచి అనేక దేశాలు యుద్ధాల్లో ఉన్నాయి. ఆఫ్రికాలో, ఆసియాలో యుద్ధాలు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల యుద్ధాలు, అంతర్గత తిరుగుబాట్లు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం 2022, ఫిబ్రవరిలో మొదలైంది. 1948లో ముగిసిన రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అతిపెద్ద యుద్ధం ఇదే. మ్యాపును మార్చే యుద్ధంగా చెప్పవచ్చు. 1990?91లో సోవియన్ యూనియన్ పతనం అయిన తర్వాత యూరప్ జాగ్రఫీ మారింది. ఇప్పుడు రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఆర్థిక నష్టం, జన నష్టం, సంపద నష్టం విపరీతంగా జరిగింది. ఏళ్ల తరబడి యుద్ధం కొనసాగడమే ఇందుకు కారణం. ఇజ్రాయెల్ 2023 అక్టోబర్‌లో హమాస్‌కు చెందిన ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేసి అనేక మందిని ఊచకోత కోశారు. దీంతో ఇజ్రాయెల్ గాజాపై దాడిచేసింది. ఇది రెండేళ్లు కొనసాగింది. ఆ తర్వాత లెబనాన్, హెజ్‌బొల్లాపై దాడి చేసింది. ఉగ్రవాద నాయకులను హతమార్చింది. ఇరాన్‌పైన కూడా 2025లో 12 రోజులు దాడి చేసింది. ఇదంతా గల్ఫ్‌లో ఉద్రిక్తలను తెలియజేస్తుంది. ఇక హూతీ రెబల్స్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా, అనుకూలంగా యూఏఈ కొట్టుకుంటున్నాయి. 2016 నుండి 2026 మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.: రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ సంఘర్షణలు ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాటో దేశాలకు విస్తరించి, అణ్వస్త్ర దాడులకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ చైనా (డోక్లాం, గల్వాన్) వంటి సరిహద్దు ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ ఆయుధాలతో పాటు, సైబర్ దాడులు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు (ఖతీనీజూజీణజీనిటజీ) కూడా ఈ యుగంలో భాగమయ్యాయిఇక సిరియా అంతర్యుద్ధం మొదట్లో తర్వాత టర్కీ సహకారంతో యుద్ధం చేస్తోంది. అమెరికా టర్కీ అనుకూల సున్నీ ప్రభుత్వం ఏర్పడేలా చేసింది. ఇజ్రాయెల్ దక్షణ సిరియాపై దాడి చేసింది. ఇక భారత్‌లో 2017లో డోక్లాం, 2020లో గల్వాన్ సంఘటన జరిగాయి. ఇవి పెద్ద యుద్ధాలు కాకపోయినా ఏళ్లపాటు సైన్యం మోహరించాల్సి వచ్చింది. 2025లో ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. పాకిస్తాన్ శరణు వేడుకోవడంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను హోల్డ్‌లో పెట్టింది. 2025లో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌కు యుద్ధం జరిగింది. ఈ ఏడాది కూడా యుద్ధం కొనసాగుతోంది. ఆఫ్రికాలోనూ సూడాన్, సౌత్ సూడాన్, సోమాలియా, ఇథియోపియా, కాంగోలోనూ యుద్ధాలు జరుగుతున్నాయి. నార్త్ కొరియా, సౌత్ కొరియా, కంబోడియా, థాయ్‌లాండ్ మధ్య యుద్ధాలు సాధారణం అయ్యాయి. అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య యుద్ధం జరిగింది. యుద్ధ రంగంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడే సైనికులు తీవ్రమైన శారీరిక, మానసిక అనుభవాలను ఎదుర్కొం టారు. మరణించిన వారి జీవితం అంతటితో సమసిపోయినా వారి కుటుంబాలకు అది చిరకాల బాధాకారణమౌతుంది. గాయపడినవారు మానసికంగాను, శారీరికంగాను, ఒకోమారు జీవితాంతం, అనేక వైకల్యాలతో బ్రతుకు గడపవలసి వస్తుందిజన నష్టంతో పాటు ఆస్తి నష్టం, ఆర్థిక వ్యవస్థ గందరగోళం, వ్యవస్థ దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. కోలుకోవ డానికి సంవత్సరాలు లేదా దశాబ్దాలు పట్టవచ్చును. దేశ వనరులు చాలావరకు ప్రగతి నుండి సైనిక అవసరాలకు కేటాయింపబడవచ్చు ను. దేశంలో నెలకొన్న సంక్షోభం వల్ల, జనంలో రేకెత్తిన తీవ్ర భావాల వల్ల ప్రజలను రెచ్చ కొట్టే నాయకులు అధికారాన్ని హస్తగతం చేసుకొనే అవకాశం ఎక్కువవుతుంది. అణ్వాయు ధాలు, రసాయనిక ఆయుధాలు, మందు పాతరలు వంటి వాటి వినియోగాల వల్ల ఆరోగ్యం, జీవనం అస్తవ్యస్తం కావచ్చు ను. 2022లో యుద్ధం జరిగినప్పుడు అజర్‌బైజాన్ ఆధిపత్యం కనబర్చింది. 2023లో జరిగిన యుద్ధంలో 1.5 లక్షల మంది ఆర్మేనియాకు వెళ్లారు. మొత్తంగా 2016 నుంచి 2026 వరకు 61 యుద్ధాలు జరిగాయి. దీంతో మోదీ చేసిన ప్రకటన తప్పు అనిపిస్తుంది. భారత్ యుద్ధానికి సర్వదా సన్నద్ధంగా ఉంది.

# రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే చరిత్ర క్షమించదు



రాష్ట్రంలో మన భారత రాజ్యాంగ పీఠిక అభాసు పాలవుతున్నది. పౌరుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వేదన కలిగిస్తున్నది. బాధ్యతాయుత ప్రభుత్వం చేయాల్సిన పని ఇలా కానే కాదు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలన కాళరాత్రులను ప్రజల జీవితాల్లోకి ప్రవహింప చేస్తున్నది. చట్టం ముందు అందర్నీ సమానంగా చూస్తామని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ప్రమాణం చేసిన నాయకులు వాటిని గాలికొదిలేస్తున్నరు. ఎవ్వరూ చెప్పినా.. ఎంత చెప్పినా.. ప్రజల గగ్గోలు పెడుతున్నా... గోడు గోడమని గోస పడుతున్నా కనీసం కనికరించడం లేదు. ఎప్పుడు ఎవరి ఇండ్లు కూల్చేస్తారో తెలియదు. ఎప్పుడు ఎక్కడ హైడ్రాపేరుతో బుల్డోజర్లు వస్తాయో తెలియని భయానక వాతావరణం నేడు రాష్ట్రంలో కన్పిస్తూ ఉన్నది. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచింది. ఏడో గ్యారెంటీగా భావప్రకటనా స్వేచ్ఛను కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రజల ఆస్తులు కూలుస్తామని ఎనిమిదో గ్యారెంటీని చెప్పకుండా దాచుకున్నది. ఇప్పుడు తమ రహస్య ఎజెండాను అమలు చేస్తున్నదనే అనుమానం ప్రజల్లో కలిగేలా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ వ్యవహార శైలి గురించి మరింత నిర్దుష్టంగా చెప్పాలంటే భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హామీ అయిన ఆర్టికల్ 19, 21తో పాటు చట్టబద్ధమైన ఆస్తి హక్కును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది. తమ జీవన భద్రతకు ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాల్సి ఉంటుంది. 1973లో సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. అదే కేశవానంద భారతీ కేసుగా చరిత్రకెక్కింది. పౌరుల హక్కుల కంటే పార్లమెంట్, అసెంబ్లీ చేసిన చట్టాలు మహోన్నతమైనవి ఏమీ కాదని చెప్పింది. హైడ్రాపై అసెంబ్లీ ఆమోదముద్ర వేయించుకున్నంత మాత్రాన ప్రజల ఆస్తులను, వారి గౌరవ ప్రదమైన జీవితాలను ధ్వంసం చేసేహక్కు చట్టసభలకు ఉంటుందా? ప్రజల జీవితాలకు రక్షణ లేకుండా చేయాలని చట్టాలు చెప్తున్నాయా.? ప్రభుత్వం వహరిస్తున్న తీరు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధం కాదా? 1960-80 మధ్య కాలంలో భారత రాజ్యాంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సందర్భం. ఎస్ఆర్ బొమ్మై కేసు, కేశవానంద భారతి కేసుతోపాటు చాలా కేసుల్లో న్యాయస్థానాలు చొరవ తీసుకోవడం వల్ల భారత ప్రజాస్వామ్య సజీవతకు బీజం పడింది. అంతేకాదు పౌరులు గౌరవప్రదంగా, నిర్భయంగా జీవించే ధైర్యాన్ని కూడా న్యాయ స్థానాలు కల్పించాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కోర్టులు మొట్టికాయలు వేసినా తన తీరు మార్చుకోవడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీ రాగానే కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇది ఇటీవల పరాకాష్టకు చేరింది. ఖమ్మం జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న వెలుగుమట్లలో పేదలకు చెందిన వందలాది నివాసాలను ధ్వంసం చేసింది. ప్రజల పట్ల ప్రేమ లేకపోవడమే ఇందుకు కారణమా? లేకపోతే చట్టాల పట్ల గౌరవం లేకపోడమే కారణమా? తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ తమది ప్రజాస్వామ్యయుత నేపథ్యం అని చెప్పకుంటుంది. కానీ చర్యలు మాత్రం దానికి భిన్నంగా ఉంటాయి. భవిష్యత్తు అభివృద్ధి కోసమని గడిచిన ఏడు దశాబ్దాలుగా ఇక్కడి పేదలకు జీవనాధారమైన భూములు కోల్పోయారు. ఎక్కడెక్కడి వారో ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారు. స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడి వారు మాత్రం మౌలిక సదుపాయాల కోసమని, నైట్‌మార్కెట్ కోసమని నివాసాలను, భూములను కోల్పోతున్నారు. మన రాజ్యాంగం ఇచ్చిన హామీ ప్రకారం ఎవరైనా ఎక్కడైనా జీవించొచ్చు, వ్యా పారాలు చేసుకోవచ్చు. నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఇతరుల కోసం తరాలకు తరాలు ఆస్తులు కోల్పోవడాన్ని రాజ్యాంగం సమర్థిస్తుందా? ఇక్కడి పేదలను నిలువునా ముంచుతామని అంటే నిర్దేశిత చట్ట నియామాలు మౌనంగా ఉంటాయా? ఎలాంటి అభివృద్ధి అయినా సరే విధ్వంసం, విస్తాపనకు ప్రత్యామ్నాయాలు లేనే లేవా? ఈ తీరులో పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు? మూసీ సుందీకరణ కోసం సుమారు యాభై కిలోమీటర్ల మేర లక్షలాది నివాసాలను ధ్వంసం చేస్తామని అంటే ఎట్లా ఊరుకోవాలి? చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు? లేకపోతే అధికారానికి కండ్లు ఉండవు, సంపదకు ఆత్మ ఉండదనే నానుడిని నిజం చేస్తున్నారా? ఎవరెట్లా అనుకున్నా తాము అనుకున్న విధంగా ముందుకెళ్తామనే ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారా? కాంగ్రెస్ పాలనలో కూల్చడం తప్పా నిర్మించడం ఎక్కడైనా ఉన్నదా? కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమున్నదని భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. అంతా తమ ఇష్టం అనే భావనతో పాలకులు ఉంటే గనుక ముమ్మాటికీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నట్టే, పౌరుల జీవన భద్రతను గాలికి వదిలేసినట్టే.. భారత రాజ్యాంగ పీఠికకు తూట్లు పొడుస్తున్నట్టే. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలక పెద్దలు తప్పును సరిచేసుకోకుంటే చరిత్ర అస్సలు క్షమించదు.

# పురుషుల్లో రొమ్ము క్యాన్సర్



హైదరాబాద్, : ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మందిని క్యాన్సర్ మహమ్మారి బలిగొంటుండగా.. పురుషుల్లోనూ రొమ్ము క్యాన్సర్ వేగంగా విస్తరిస్తోంది. రొమ్ము క్యాన్సర్ కేవలం మహిళలకే వస్తుందన్న అపోహ వల్ల పురుషులు లక్షణాలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా 87 శాతం కేసులు చివరి దశలో బయటపడుతున్నాయని సనత్‌నగర్ ఈఎస్ఐసీ అధ్యయనం వెల్లడించింది. ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయగలిగే ఈ వ్యాధిని అవగాహన లోపం వల్ల ప్రాణాంతకంగా మార్చుకుంటున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచాన్ని శరవేగంగా కబళిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా దాదాపు కోటి మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలోనూ లక్షల సంఖ్యలో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఒకసారి క్యాన్సర్ బారిన పడితే బయటపడడం చాలా కష్టం. చికిత్స తీసుకుంటూనే మరెన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక రొమ్ము క్యాన్సర్ అనగానే కేవలం మహిళలకు మాత్రమే వచ్చే వ్యాధిగా సమాజంలో ఒక బలమైన ముద్ర ఉంది. కానీ, పురుషుల్లో కూడా ఈ వ్యాధి ప్రబలుతోందని, అది కూడా ప్రాణాంతకమైన చివరి దశలో బయటపడుతోందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని సనత్‌నగర్ ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ 2019 నుంచి 2025 మధ్య కాలంలో నిర్వహించిన ఒక ప్రత్యేక అధ్యయనంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈఎస్ఐసీ అధ్యయనంలో పాల్గొన్న 15 మంది రోగుల డేటాను విశ్లేషించగా.. అందులో 60 శాతం మంది థర్డ్ స్టేజ్‌లో, 26.7 శాతం మంది ఫోర్త్ స్టేజ్‌లో ఉన్నప్పుడు మొదటిసారి డాక్టర్‌ను సంప్రదించారు. అంటే సుమారు 87 శాతం మందిలో క్యాన్సర్ శరీరం అంతటా వ్యాపించిన తర్వాతే చికిత్స ప్రారంభమైంది. లక్షణాలు కనిపించినప్పటి నుంచి వ్యాధి నిర్ధారణ అయ్యే వరకు సగటున ఆరు నెలల జాప్యం జరుగుతోందని డాక్టర్లు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న రోగులలో చాలా మందికి చనుమొన వెనుక గడ్డలు, చర్మం మెద్దుబారటం, చనుమొన లోపలికి కుంచించుకుపోవడం వంటి లక్షణాలు కనిపించాయి. ఇద్దరు రోగులలోనైతే వ్యాధి తీవ్రత పెరిగి పుండ్లు కూడా పడ్డాయి. ఇటువంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. ఈఎస్ఐసీ ఆంకాలజీ విభాగం హెడ్ డాక్టర్ గుమ్మల్ విశేష్ మాట్లాడుతూ.. ఆయా రోగుల్లో ఎవరికీ ఫ్యామలీలో క్యాన్సర్ హిస్టరీ, హార్మోన్ల సమస్యలు వంటి ముందస్తు ముప్పు కారకాలు లేవని చెప్పారు. పురుషుల్లో ఈ వ్యాధి అరుదు కావడంతో.. ప్రారంభ లక్షణాలను తప్పుగా అర్థం చేసుకోవడమే ఈ జాప్యానికి కారణమని అంటున్నారు. ఇక 2025లో జరిగిన ఫాలోఅప్ ప్రకారం.. 60 శాతం మంది రోగులు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు. ఇద్దరు వ్యాధి తీవ్రతతో మరణించగా.. 26.7 శాతం మంది చికిత్స ఆపేశారు. ఈఎస్ఐసీలో ఉచిత చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ.. సుదూర ప్రయాణాలు, సామాజిక వివక్ష, అవగాహన లోపం వల్ల రోగులు చికిత్సకు దూరమవుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. మహిళల రొమ్ము క్యాన్సర్‌పై ఉన్నంత అవగాహన పురుషుల విషయంలో లేకపోవడం పెద్ద లోపంగా మారిందని అంటున్నారు. పురుషుల కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ మార్గదర్శకాలు లేవని వైద్య నిపుణులు చెబుతున్నారు. పబ్లిక్ హెల్త్ మెసేజింగ్‌లో పురుషుల రొమ్ము క్యాన్సర్‌ను కూడా చేర్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల క్యాన్సర్‌ను నోటిఫైబుల్ డిసీజ్‌గా గుర్తించడం వల్ల డేటా సేకరణ మెరుగుపడుతుందని అయితే జాతీయ స్థాయిలో దీనిపై ప్రత్యేక విధానాలు రావాలని నిపుణులు కోరుతున్నారు



# ముందుచూపు

భగభగమండే ఎండల తరువాత మొదలయ్యే ఖరీఫ్ కాలం... అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా మామూలే! విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి ... తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇందులో సాగునీటికి అవసరమైన వర్షాలు తప్ప మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందుచూపుతో ముడిపడి ఉన్నవే! అయినా, ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వహించటం వల్ల, ముందస్తుగా అవసరమైనన్ని విత్తనాలూ, ఎరువులూ సమకూర్చకపోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురై, గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా వస్తోంది. పుండు మీద కారం చల్లినట్టు- ఈసారి ఈ కష్టాలన్నింటికీ తోడు ఒకవైపు అమెరికా యుద్ధోన్మాద పర్యవసానం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఈపాటికే హెచ్చరించింది. ఈ కారణాలను సాకుగా చూపించి, చేతులు ఎత్తేయకుండా- ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకులు తమ తక్షణ కర్తవ్యంగా పెట్టుకోవాలి.

చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం మరొక శరాఘాతం. ఏటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను మనదేశంలో ఉపయోగిస్తున్నారు. ఇందులో అత్యధికం మనదేశంలోనే తయారవుతున్నప్పటికీ- ముడిసరుకుల కోసం దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప- అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమకూరవు. ఇప్పటికే పశ్చిమాసియా లో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోయి, కష్టకాలం దాపురిం చింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే - జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు.

ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. సాగుకు అవసరమైన సరంజామాను సమకూర్చాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. మే 15 నాటికే కాలువల్లో నీరు విడుదల చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అయితే, పొలాలకు ముందుగా నీరివ్వటంతోనే సరిపోదు. అంతకన్నా ముందుగానే అవసరమైన విత్తనాలు, ఎరువులు,

# ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

నిజామాబాద్ సెప్టెంబర్ 23 ( ప్రజాగళం ప్రతినిధి ) ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీ నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీఓలతో కీలక అంశాలపై సమీక్ష జరిపారు. ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ కార్యాచరణతో సన్నద్ధం కావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో సదుపాయాల కల్పనతో పాటు, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గుర్తించిన గిడ్డంగులు, ఫంక్షన్ హాళ్లు, ఆయా ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించారు. కాగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువు కంటే ముందే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తప్పవని అన్నారు. మ్యాపింగ్ కాని వారికి, పేర్లు ఇతర వివరాలలో వ్యత్యాసం ఉన్న వారికి ఇంకనూ నోటీసులు జారీ చేయకపోతే తక్షణమే అందించాలని, నోటీసులు ఇచ్చిన వారి హియరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్, వచ్చే వారం నాటికి ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్ లో ఉండకుండా అన్నింటినీ పరిష్కరించాలని గడువు విధించారు. తహసిల్దార్, ఆర్డీఓ లాగిన్లలోని అన్ని మాడ్యుల్స్ కు సంబంధించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, భూభారతి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. హౌసింగ్ శాఖ పనితీరును సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ పెండింగ్ ఇళ్ళ నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని అన్నారు. రెండవ విడత మంజూరీలను వేగవంతం చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ఈ నెలాఖరు నాటికి పూర్తి కావాలని అన్నారు. 8274 డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి కాగా, ఇప్పటికే వాటిలో 6713 ఇళ్ళ కేటాయింపులు పూర్తయ్యాయని, మిగిలిన 1561 ఇళ్ళను కూడా వారం వ్యవధిలో లబ్దిదారులకు లాటరీ పద్ధతిన, నిబంధనలను అనుసరిస్తూ



పూర్తి పారదర్శకంగా కేటాయింపులు జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

### మైనారిటీ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించాలి.

మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ అబ్దుల్ హమీద్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. షాదీ ముబారక్ పథకం కింద జిల్లాకు 19.98 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించగా, 7.79 కోట్లు మాత్రమే ఇప్పటివరకు పంపిణీ జరిగిందన్నారు. ఇతర సంక్షేమ పథకాల విషయం లోనూ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ముమ్మర ప్రచా రం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు పతకాలను సద్వినియోగం చేసుకునేలా, ప్రభుత్వ తోడ్పాటుతో లబ్ది పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. లబ్దిదారుల ఎంపిక విషయంలోనూ అధికారులు జాప్యం చేయకుండా దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ అర్హత కలిగిన వారికి ఆమోదం తెలుపాలని సూచించారు. అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# యమపాశంగా మారిన విద్యుత్ కండక్టర్ తీగలు

## గాల్లో కలిసిన నిండు ప్రాణం

### - రోడ్డున పడ్డ కుటుంబం..-పంటపొలాల్లోనే వేలాడుతున్న విద్యుత్ తీగలు.-అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

ఆర్మూర్, సెప్టెంబర్ 23 (ప్రజాగళం) ఆలూర్ మండలం గగ్గుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఓకుటుంబం రోడ్డున పడేసింది. ఆ శాఖ అధికారుల పై కుటుంబం సభ్యులు,గ్రామస్తులు తీవ్ర హాగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ పొలాల మధ్య ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.గగ్గుపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు మండిపడుతున్నారు. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించి తీగలను సరిచేసి ఉంటే ఈ విషాదం జరిగేది కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవాల్సిన పరిస్థితి ఉండేది కదాని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు కుటుంబాన్ని ఆదుకునే దిక్కేవరు? ప్రాణం పోయిన తర్వాత పరిహారం ప్రకటించడం కంటే.. ప్రాణాలు పోకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టలేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ప్రతిరోజూ ప్రమాదకరమైన విద్యుత్ తీగల కిందుగా వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు



అంటున్నారు. గగ్గుపల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే పరిశీలించి, కిందికి వేలాడుతున్న తీగలను సరిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమెండ్ చేస్తున్నారు.బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మంగల్ పహాడ్ లో ఆయుష్ వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం....

ఎడపల్లి,సెప్టెంబర్ 23: (ప్రజా గళం)ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామంలో మం డల ఆయుష్ వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థాని క గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆయు ర్వేద శిబిరం ఏర్పాటు చేశారు.11వ జాతీయ ఆయు ర్వేద దినోత్సవాన్ని నిర్వహించారు.ఇది మనకెంతో గర్వకారణం అని,ఎందుకంటే ఆయుర్వేదం పుట్టింది మన భారత దేశంలోనే అని స్పష్టం చేశారు.ఆయుర్వే దమే కదా అని ప్రపంచ దేశాలు 4అంతగా ప్రపంచ దేశాలు పట్టించుకోలే దని పేర్కొన్నారు.గత 11 సంవ మహత్యాన్ని చదువుకుని,కనుక్కున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలన్నీ మన భారత దేశం వైపు చూస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా దీర్ఘకాలి కంగా,మానసికంగ,శారీరకంగా రెండు కూడా ఆధునిక వైద్యం ఎలా తీసుకుంటావెూ,రోగమొచ్చిన తర్వాత రోగాన్ని తగ్గించడానికి తీసుకుంటామని అన్నారు. ఆయుర్వేదం ఆలా కాదు రోగం రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలని,ముందు చూపుగా అది సిమ్టమ్స్ ని రాకుండా చేస్తుందని,రెండు విధాలుగా,పని చేస్తుందని, అన్నారు.ఈ రోజు ఆయుర్వేద దినోత్సవం ఎందుకు ఎంపక చేశారంటే ప్రపంచ దేశాలు మన ఆయుర్వేదం కు ప్రాముఖ్యతను గుర్తించి సెప్టెంబర్ 23 న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకుంటుందని అన్నా రు.ఈ సందర్భంగా ప్రజలు ఆయుర్వేదన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం అలవాటు చేసుకోవాలని కోరారు. అంతకుముందు డాక్టర్.నీలిమ ను,సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్



చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్,ఉపస ర్పంచ్ బట్టు బాబయ్య, కార్యదర్శి మహ మూద్ అలీ, చేపూర్ శ్రీనివాస్ గౌడ్,జిపివో లక్ష్మణ్ చారి,ఎంఎల్ హెచ్,పి.శైలేజ,ఆశా వర్కర్లు,విజయ, అనిత,ఆయుష్ ఫార్మసిస్ట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రకు ఆటంకాలు లేకుండా చూడాలి

### -అన్ని శాఖల సమన్వయంతో ముందుకువెళ్ళాలి .. -రూట్ మ్యాప్ పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే.





నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 23( ప్రజాగళం ) ఇందూరులో నిర్వహించే వినాయకుడి శోభాయాత్రకు అధికారులు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని దుబ్బ చౌరస్తా నుంచి లలితా మహల్, గాంధీ గంజ్, నెహ్రూ పార్క్, గాంధీ చౌక్, పవన్ టాకీస్, గాజుల్ పేట్, పెద్ద బజార్, గోల్ హనుమాన్ మీదుగా వినాయకుల బావి వరకు శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరులో నిర్వహించే గణపతి శోభాయాత్ర ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. సుమారు వందేళ్లుగా అనంత చతుర్దశి (ఈ నెల 25న) రోజున ప్రత్యేక రథంలో వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని, విద్యుత్, కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, పోలీసు శాఖల సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడ్చివేత, అవసరమైన చోట బీటీ రోడ్ల నిర్మాణం, వినాయకుల బావి వద్ద సౌకర్యాలు పరిశీలించడం జరిగిందన్నారు. మండప నిర్వాహకులు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్, శ్రీనివాస్, మరావర్ కృష్ణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఓం గణేష్ మండలి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న సీపీ



నిజామాబాద్ క్రైమ్ , సెప్టెంబర్ 23( ప్రజాగళం ) జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన శ్రీ ఓం గణేష్ మండలి వద్ద బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,అదనపు కలెక్టర్ భుజంగా రావ్ లు పాల్గోన్నారు.మొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ లు కలిసిఅన్నదాన కార్యక్రమం లో పాల్గోన్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ అన్న[illegible] కార్యక్రమంలో స్నేహ సొసైటీ , గ్రేసీ ఆర్గనైజషన్ విద్యార్దులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్ , ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ , ప్రొబ్షనరీ డిప్యూటీ కలెక్టర్ సందీప్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్ టి. పరమేశ్వర్ ,డి ఎం హెచ్ ఒ రాజశ్రీ ,జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్ , ఎ.ఆర్ ఎ.సి.పి కృష్ణ , సి టి సి ఎ.సి.పి రాజశేఖర్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సి. ఐ లు , ఎస్. ఐ లు , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కార్యాలయ[illegible] సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నయాబాది అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు సీమంతం,చిన్నా రులకు అన్నప్రాసన.....



ఎడపల్లి,సెప్టెంబర్ 23: (ప్రజా గళం)ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదిలోగల గంగా మణి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భవతు లకు సీమంతం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వ హించారు.ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రం టీచర్ గంగామణి గర్భిణులకు పసుపు,కుంకుమ,స్వీట్లు, పూలు,పండ్లు,బ్లౌజ్,గాజులతో సాంప్రదాయబద్ధంగా ఒడిలో పెట్టి అక్షింతలు వేసి వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు సీమంతం కార్యక్ర మం పండువగా నిర్వహించారు.అలాగే సెంటర్ లోని చిన్నారులకు అన్నప్రసాన చేసి తినిపించారు.ఈ కార్య క్రమంలో అంగన్ వాడి టీచర్ గంగామణి,గర్భిణీ మహి ళలు,బాలింతాలు,చిన్నారులు ఉన్నారు.

# ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది

## అయినా ప్రతినెలా బియ్యం సరఫరా

రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తిచారు. రేషన్‌కార్డుదారులు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది.

# జూరాల నీటి విడుదల

ప్రజాగళం ప్రతినిధి,(జూరాల): జూరాల నీటి విడుదలకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు.రైతుల సాగునీటి అవసరాలపై మంత్రి కీలక ఆదేశాలతో అధికారులు బుధవారం ఉదయం జూరాల నుంచి నీటిని విడుదల చేసారు.ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు.



# రక్తసంబంధం వర్సెస్ రాజకీయ పంతం

హైదరాబాద్, : రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ రాజకీయాలు ఇప్పుడు ఒకే రకమైన వారసత్వ యుద్ధం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నా.. అగ్రనేతల కుటుంబాల్లోని అన్నాచెల్లెళ్ల మధ్య తలెత్తిన విభేదాలు పార్టీల ఉనికిని, ఉమ్మడి ఓటు బ్యాంకును ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ , తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి ఎదుర్కొంటున్న ఈ చిత్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవడం వారి వల్ల కావడం లేదు. తెలుగు రాజకీయాల్లో వైఎస్సార్, కేసీఆర్ కుటుంబాలకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్న వెన్నంటి నిలిచిన చెల్లెళ్లు, ఇప్పుడు అదే అన్నలకు రాజకీయంగా సవాల్ విసురుతున్నారు. ఏపీలో వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేసి పార్టీని కాపాడితే, తెలంగాణలో ఉద్యమ సమయంలో కవిత సాంస్కృతిక సారథిగా నిలిచారు. అయితే, నేడు ఏపీలో జగన్-షర్మిల మధ్య ఆస్తుల గొడవలు, రాజకీయ విభేదాలు బహిరంగమై కోర్టుల వరకు వెళ్లగా.. తెలంగాణలో కేటీఆర్-కవిత మధ్య ఆధిపత్య పోరు .. కవిత సొంత పార్టీ దిశగా వెళ్లింది. వైసీపీలో జగన్, షర్మిల మధ్య పోరు కేవలం రాజకీయమైంది మాత్రమే కాదు, కుటుంబ ఆస్తుల పంపకాల్లో తలెత్తిన విభేదాలు కూడా దీనికి ఆజ్యం పోశాయి. తల్లి విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటం పార్టీ కేడర్‌లో అయోమయాన్ని సృష్టించింది. అటు బీఆర్ఎస్‌లోనూ కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం జరిగిన ప్రతిసారీ కవిత వర్గం అసంతృప్తి వ్యక్తం చేయడం, తాజాగా ఆమె కొత్త పార్టీ పెట్టబోతూండటం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ సభ్యుల మధ్య ఉండే రహస్యాలు, లోపాలు రాజకీయ ప్రత్యర్థులకు బలమైన అస్త్రాలుగా మారుతున్నాయి. ఏపీలో షర్మిల చేసే విమర్శలను టీడీపీ, జనసేన తమకు అనుకూలంగా మలుచుకుంటుంటే.. తెలంగాణలో కవిత అరెస్ట్ లేదా ఆమెపై వచ్చే ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్ , ప్రస్తుత పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి వాడుకుంటున్నాయి. "ఇంటిని చక్కదిద్దుకోలేని వారు రాష్ట్రాన్ని ఏం చక్కదిద్దుతారు అనే విమర్శలను ఈ రెండు పార్టీలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ప్రాంతీయ పార్టీలు ప్రధానంగా ఒక బలమైన నాయకుడి చుట్టూ, ఆ కుటుంబం చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. అన్నాచెల్లెళ్లు విడిపోవడం వల్ల ఆ కుటుంబానికి ఉన్న సింపతీ ఓటు బ్యాంకు రెండుగా చీలిపోతుంది. ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు జగన్, షర్మిల మధ్య నలిగిపోతుంటే.. తెలంగాణలో కేసీఆర్ వారసులుగా కేటీఆర్, కవితలో ఎవరిని నమ్మాలో తెలియక కేడర్ నిరాశలో ఉంది. ఈ చీలిక అంతిమంగా అధికార పక్షాలకు వరంగా మారుతోంది. నేతల మధ్య గొడవలు కేవలం పైస్థాయిలోనే ఉండవు, అవి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు చేరుతాయి. వారసత్వ పోరు ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల బలహీనతకే దారితీసింది. అన్నాచెల్లెళ్ల ఈ సవాళ్లు సద్దుమణగకపోతే.. రెండు రాష్ట్రాల్లోనూ బీఆర్ఎస్, వైసీపీలు తమ ఉనికిని కాపాడుకోవడం కష్టతరమే. కుటుంబాల్లోని చిచ్చు.. రాజకీయంగా ప్రత్యర్థులకు పెరటిలో పండగలా మారుతుందనడంలో సందేహం లేదు.

# పోషణ పక్వాడ లో అంగన్వాడీ ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



రాయికల్:ఐ సిడి ఎస్ జగిత్యాల ప్రాజెక్టు రాయికల్ మండలం అల్లీపూర్ సెక్టార్ లోని కుమ్మరిపల్లి గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో సర్పంచ్ అధ్యక్షతన, సి డి పి ఓ ఆధ్వర్యంలో 8వ పోషణ్ పక్వాడలో అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిరహించడం జరిగింది.సి డి పి ఓ మమత మాట్లాడుతూ 2018 లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పోషణ పక్వాడ ప్రోగ్రాం భారతదేశ జనాభా ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది. విహెచ్ఎస్ఎన్‌డి(విలేజ్ హెల్త్,శానిటే షన్ న్యూట్రిషన్ డే)లో పిల్లలు బరువులు ఎత్తులు చూసి లోప పోషణ,అతి తీవ్ర లోప పోషణ గురించి తెలపడం జరిగింది.పిల్లల ఆరోగ్యం మరియు మెదడు ఎదుగుదల చాలా కీలకం.పోషకాహార అలవాట్లలో మార్పు తీసుకురావడానికి సమతుల్య ఆహారం వివిధ రకాల పోషకాలు కలిగిన తరచూ చిన్న భోజనాలు,2-3 గంటలకు ఒకసారి చిన్న భోజనాలు ఇవ్వడం.ఇది శక్తి స్థాయిలను నిర్వహించ డానికి మరియు పెరుగుదలకు సహాయపడుతుంది.నీటి సమతుల్యత కొరకు, తరచూ నీరు, పాల,మరియు పండ్లరసాలుఇవ్వడం జరుగు తుందని తెలిపారు.పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా 0-6 సం॥ పిల్లల తో బొమ్మల తయారీ ఇసుకతో ఆటలు ఇలాంటి స్వేచ్ఛయుత ఆటల వలన శారీరక ఆరోగ్యం,మెదడు అభివృద్ధి చెందుతుందని తెలిపారు.3-6 సం॥, పిల్లలకు వారి అభివృద్ధి నివేదికలు గుర్తించి స్టార్స్ ఇచ్చి ప్రతి ఇయర్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తామన్నారు.ఇది తల్లి తండ్రుల సమక్షంలో పిల్లలు నేర్చుకున్న వాటితో ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోషకాల గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.తర్వాత పిల్లలతోగ్రాడ్యుయేషన్ డే,అన్న ప్రసన్న చేసి గుడ్లు,బా లమృతంటీ హెచ్ ఆర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో శ్రీయుత సర్పంచ్ గుమ్మడి సంతోష్,ఉప సర్పంచ్ కోడిమ్యాల శేఖర్,సూపర్వైజర్ రాధ,ఏ ఎన్ ఎం ప్రశాంతి,పంచాయతీ సెక్రటరీ కె. రాజేష్,కరోబార్ రాజేందర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి,ఆశ వర్కర్ సుష్మ,రజిత అంగన్వాడీ టీచర్స్ పద్మావతి,వనిత, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవ ర్గం లోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లగృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్,నిజాంపేట్, కల్హేర్, మండలాల్లోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిజాంపేట్ మండల పరిధిలోని నాగ్ధర్ గ్రామానికి చెందిన వందన - రవీందర్ దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై అలాగే కల్హేర్ మండలం పరిధిలోని మహదేవ్ పల్లి గ్రామానికి చెందిన రుక్మిణి లింగయ్య ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం అండగా ఉంటుందని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహామాయా బండారం బహిర్గతం

**ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం, గృహిణిపై వేధింపులు**
**వాట్సాప్‌లో ఫోటోలు, మెసేజ్లు**
**ఎఫ్ఐఆర్ ఉన్నా చర్యలు లేవు**
**పోలీస్ పరిచయాలు ఉన్నాయంటూ రివర్స్ లో బెదిరింపులు**
**బాధితురాలికి అండగా యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్**

కొత్తగూడెం/ హైదరాబాద్ :హైదరాబాద్ లో నివాసం ఉంటున్న గోపి కృష్ణ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందడమే కాకుండా, ఓ గృహిణిని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సదరు వ్యక్తి ఇంజనీరింగ్‌లో అన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినప్పటికీ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇంకొంత మందికి ఇలానే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బాధిత గృహిణితో పరిచయం పెంచుకుని, తరువాత ఆమెను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఇంటికి వచ్చి ఆమె భర్త లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపిస్తూ, మెసేజ్లు చేస్తూ వేధింపులు కొనసాగించాడని, ఇంతటితో ఆగకుండా బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులకు మహిళకు సంబందించిన మార్ఫింగ్ ఫోటోలు, మార్పులు చేసిన మెసేజ్లు పంపిస్తూ పరువు నష్టం కలిగించగా బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నంబర్ 339/2026తేదీ 09-04-2026 నమోదు అయింది. అయినప్పటికీ ఇప్పటివరకు గోపి కృష్ణ పై ఎలాంటి విచారణ జరగకపోవడమే కాకుండా, చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గోపి కృష్ణ తనకు పోలీస్ వ్యవస్థలో పరిచయాలు ఉన్నాయని చెప్పి, "ఎవరూ ఏం చేయలేరు" అంటూ బాధితురాలిని బెదిరిస్తున్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ ప్రతినిధి పి.బేబీ, ఫేక్ సర్టిఫికెట్ల ర్యాకెట్‌ను పూర్తిగా వెలికితీసి, గోపి కృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అలాగే బాధిత గృహిణికి తక్షణ న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరారు.


# హసన్ పర్తి లో డీసీసీ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన అడుగు

హసన్ పర్తి: హసన్ పర్తి మండల కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ వాజ్పేయి,ఎంపీ శ్రీమతి కడియం కావ్య కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ నూతన బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు,మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు,చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు, డిపాజిట్ సేవలు,ఇతర ఆర్థిక సౌకర్యాలను పొందేందుకు ఈ బ్రాంచ్ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంకులు ప్రధాన వనరులుగా పనిచేస్తాయని,రైతులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ వ్యవసాయ,ఉపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, పిఏసిఎస్ ఇంచార్జ్ జగన్మోహన్ రావు, డిసిసిబి డి డి రవీందర్,ఏవో అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్,వీసం సురేందర్ రెడ్డి ఆరెల్లి వెంకట స్వామి, పెద్దమ్మ నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు.




# బ్రాహ్మణుల్లోనే కులాంతర వివాహాలు



హైదరాబాద్, : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి సర్వే(సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024)లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. కులాంతర వివాహాలు ఎక్కువగా చేసిన కుటుంబాలలో బ్రాహ్మణులు అత్యధికంగా ఉన్నారని తేలింది. ఆ తర్వాత బీసీ/ఎస్సీ క్రైస్తవులు, రాజులు ఉన్నారు.కాపులు, బ్రాహ్మణులతోపాటు బీసీ-ఏలు కూడా కులాంతర వివాహాలలో ఎక్కువ వాటాతో ఉన్నారు. ఏదేమైనప్పటికీ.. వెలమ, రెడ్డి వంటి అగ్రవర్ణాలు కులాంతర వివాహాల రేటును చాలా తక్కువగా కలిగి ఉన్నాయి. ఇది రాష్ట్ర సగటు కంటే చాలా తక్కువగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ (ఐఈడబ్ల్యూజీ) తెలిపింది. కులాంతర వివాహాలు సామాజిక అడ్డంకులను బలహీనపరుస్తాయి. పెరుగుతున్న సామాజిక చలనశీలతను సూచిస్తాయి, ముఖ్యంగా వ్యక్తిగత ఏజెన్సీ పరంగా, మహిళలు తమ భాగస్వాములను ఎన్నుకోవడంలో ఎక్కువ స్వేచ్ఛను ఉపయోగిస్తున్నారు.కులాంతర వివాహాలతో బ్రాహ్మణులు అత్యధికంగా (12 శాతం), బీసీ-సీ, ఎస్సీ క్రైస్తవులు (9.9 శాతం), రాజులు (8.7 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అగ్రవర్ణాల్లో వధువుల కొరతతోనే కులాంతర వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసింది. కులాంతర వివాహాల ప్రాబల్యం సమాజం గురించి కూడా చర్చకు దారితీస్తోంది. అధిక పట్టణీకరణ, విద్య కూడా కులాంతర వివాహాలు చేసుకోవడానికి ఓ కారణంగా ఉన్నాయి.కులాంతర వివాహాలకు ఒక ముఖ్యమైన అంశం పట్టణ నివాసం కావచ్చు అని నిపుణులు చెబుతున్నారు. 90 శాతం మంది బ్రాహ్మణులు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వెల్లడైంది. దీంతో వివాహంలో కుల అడ్డంకులను పెద్దగా పట్టించుకోవడం లేదు. మరోవైపు ఎస్టీ కోలాం(2.6 శాతం), బీసీ-డీ మాలి (2.6 శాతం), ఎస్టీ గోండులు (2.8 శాతం) వంటి కులాలు కులాంతర వివాహాలలో అతి తక్కువ వాటా కలిగి ఉన్నాయి. అయితే దీనికి కూడా పలు కారణాలు ఉన్నాయి. అందుకే కులాంతర వివాహాలకు సంబంధించి వీరు ప్రభావితం అవుతున్నారు. భౌగోళికంగా ఒంటరితనం, పట్టణాలకు దూరంగా ఉండటం, సాంప్రదాయ నిబంధనలకు కట్టుబడి ఉండటం దీనికి కారణమని తెలిపింది. రెడ్డీలు, వెలామాలతో సహా భూ యాజమాన్యంలోని ఫార్వర్డ్ కులాల మధ్య కులాంతర వివాహాల తక్కువగానే జరుగుతున్నాయి. ఆర్థిక పురోగతి, పట్టణీకరణ కొంతమందికి వివాహంలో కుల అడ్డంకులను తొలగిస్తున్నాయి. అయితే కొన్ని కులాల్లో లోతుగా పాతుకుపోయిన ఆలోచనలు, ఇతర కారణాలతో కులాంతర వివాహాలు చేసుకోవడం లేదు.2024-25లో తెలంగాణ సామాజిక-ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల (ఎస్ఈఈపీసీ) సర్వే-2024 నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 15న ఈ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేసింది

# జీవన సాదృశ్యాలు జయంతి కథలు




ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన రచయిత్రి-కవయిత్రి వాసరచెట్ల జయంతి సమాజంలోని సమస్యలపై స్పందిస్తూ తన సంఘర్షణ, ఆర్ద్రత, అందోళన, ఆలోచన, ప్రతిఘటనను సాంద్రంగా వినిపిస్తూ..'నేలవిమానం', 'తురాయిపూలు' శీర్షికలతో రెండు కవితా సంపుటాల్ని వెలువరించి, కవయిత్రిగా తన తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. శర్వమ్మ పేరు-ప్రాధాన్యత: రచయిత్రిగా ఆవిష్కరించిన తొలికథల సంపుటి 'శర్వమ్మ మరణం' తోపాటు మొత్తం 19 కథలు ఉన్నాయి. ప్రతి కథ ఒక జీవితమే. జీవితాల్లోంచి పుట్టుకొచ్చినదే! రచయిత్రి తన అనుభవంలో చూసిన, విన్న, అంశాలనే తన కథలకు ఇతివృత్తాలుగా చేసుకుని, కొంత కల్పన జోడించి సగటు సజీవ జీవన చిత్రాలను తనదైన శైలిలో చిత్రిస్తూ వచ్చారు. ప్రముఖ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్, ప్రముఖ రచయిత్రి శీలా సుభద్రాదేవి ఈ కథలకు ప్రామాణికమైన ముందు మాటలు అందించారు. మ్యారేజి బ్యూరోల్లో కొందరు అబ్బాయిలు తప్పుడు వివరాలు ఇచ్చి, అమ్మాయిల జీవితాలతో ఆడుకునే పరిస్థితుల్ని 'తూరుపు సిందూరం' కథ కండ్లకు కట్టినట్టుగా చూపెట్టారు. కథలో కథానాయిక మోసాన్ని ధైర్యంగా జయించి ఆత్మవిశ్వాసంతో నిలబడుతుంది. ఆర్థిక బలహీనులు ఆత్మీయులు అయినప్పటికీ వారి స్వేచ్ఛను, స్వతంత్రాన్ని హరిస్తూ... వాళ్ల బతుకుల్ని ఎదుటివాళ్లు ఏవిధంగా కబ్జా చేస్తుంటారో 'ఒక చేతివేళ్లు' కథలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆర్తి లోంచి, ఆవేదన లోంచి, మేలుకుని..కోలుకుని.. ఆత్మవిశ్వాసం వైపుగా ప్రయాణించిన కథ 'కొడిగట్టిన దీపం'. తోడు వీడి వెళ్లాక కథలో భర్తను కోల్పోయిన ఒక స్త్రీ, తనదైన ఆత్మవిశ్వాసంతో కొత్త జీవితం ప్రారంభించి, భర్త కలల్ని నెరవేర్చిన తీరు కనిపిస్తుంది. బాధ్యత లేని సంతానానికి గుణపాఠం నేర్పుతూ ఆస్తిని చట్టబద్ధంగా అనాథలకు రాసిచ్చిన కథ 'శర్వమ్మ మరణం'. శర్వమ్మ వీలునామా/ శర్వమ్మ నిర్ణయం వంటి పేర్లు కూడా ఈ కథకు సరిపోతాయి. కానీ 'శర్వమ్మ మరణం' పేరే సరైనది. ఆమె చావు కోసం ఎదురుచూస్తూ... ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించిన కుటుంబ సభ్యులకు, ఆమె మరణం తర్వాత ఎదురయ్యే కోలుకోలేని దెబ్బ... ఆస్తి దక్కకుండా పోవడం. ఆమె చావు కోసం ఎదురుచూసిన వాళ్లే జీవచ్ఛవాలు అయిపోతారు. ప్రాంక్ వీడియోలు, బదులుగా జనపనార బ్యాగులు వాడొచ్చని తెలుసుకోవడం, ప్రకృతి పర్యావరణ సందేశాన్ని వ్యాపింపజేయడం ఇందులో కథాంశం. ఫలితంగా అమ్మాయి నివసించే పాలమూరు జిల్లాలో ఉన్న 'సిద్దాయిపల్లె' గ్రామం పేరు హైదరాబాద్‌లో మార్మోగుతుంది. ఇంకా 'ఎండమావి', 'తండ్రి ఋణం', 'సంభవామి యుగేయుగే', 'దిగ్బంధనం' వంటి మనసుకు హత్తుకునే, ఆలోచింపజేసే కథలు

# అమెరికాకు భారీగా తగ్గిన భారత విద్యార్థులు..

## రెండేండ్లలో 63 శాతం తగ్గుదల...

న్యూఢిల్లీ: భారతీయ విద్యార్థులకు అమెరికా విద్యపై మోజు తగ్గుతున్నది. వీసా నిబంధనలు, పెరిగిన వ్యయం, తగ్గిన ఉపాధి అవకాశాల నేపథ్యంలో భారత విద్యార్థులు అమెరికా యూనివర్సిటీ లకు బదులుగా యూరప్‌వైపు తమ దృష్టి మరల్చారు. గత రెండేం డ్లలో ఉన్నత విద్య కోసం అమెరికాను ఎంచుకొనే భారత విద్యార్థుల సంఖ్య 63% తగ్గినట్టు విద్యారుణాలు అందించే జ్ఞాన్‌ధన్ సంస్థ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విదేశాల్లో చదువుకోవాలనుకొనే భారత విద్యార్థుల్లో అమెరికాను ఎంచుకొనే వారు 2023లో 54% మంది ఉండగా అది 2025 నాటికి 20శాతానికి పడిపోయినట్టు ఆ వివరాలు తెలుపుతున్నాయి. అమెరికాలో ఇటీవల అమలులోకి వచ్చిన కఠిన వీసా నిబంధనలు, పెరిగిన ఖర్చులు, విద్యానంతరం ఉపాధి అవకాశాల కు గ్యారెంటీ లేకపోవడం వంటి అంశాలు (ఓపీటీ) సమీక్షలు వంటి అంశాలు విద్యార్థులను ప్రత్యామ్నాయాలవైపు దృష్టి సారించేలా చేశాయని తెలిపారు. ఎక్కువ మంది భారత విద్యార్థులు యూరప్‌లోని జర్మనీ, ఐర్లాండ్,ఫ్రాన్స్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

# అవినీతిలో అగ్రస్థానం రెవెన్యూ, ఇరిగేషన్ లదే

హైదరాబాద్: తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటలో ఏసీబీ అధికారులు ఈ ఏడాది దూకుడు పెంచారు. 2025లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 220 కంటే ఎక్కువ కేసులు నమోదు కాగా.. సుమారు 190మందికి పైగాప్రభుత్వఉద్యోగులను అధికారులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోనే లంచం కేసులు ఎక్కువగా వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ.58 కోట్లవిలువైన డాక్యుమెంట్లను సీజ్ చేయగా..

**Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally,PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com**